"నాకు అన్నం కావాలి బాబయ్యా.... పోనీ ఒక రూపాయి ఇప్పించండి.

వెళ్ళవోయ్—మా హీరో సినిమా టికెట్ వద్దన్న వాడికి అన్నం మాత్రం ఎందుకూ?"

ఊరేగింపు కొనసాగుతుంది.

ముష్టివాడు చిత్రంగా చూస్తున్నాడు.

....o....

# శాంతి

వివాహం అనేది భగవంతుడు ఏర్పాటు చేసిన ఒక దివ్యమైన స్త్రీ పురుషుల కలయిక.

అది నేటిసమాజంలో వ్యాపారమయింది. కారణం "ధన మూలం ఇదం జగత్" డబ్బుకోసం గడ్డితినే రోజులు.

శాంతి నల్లగా ఉంటుంది.

అలాగని అందవికారంగా ఉండదు.

....ఐదున్నర అడుగుల ఎత్తులో, వడ్డాది పాపయ్యగారి చిత్రాలలో స్త్రీమూర్తులలాగా వయసు పొంగులతో మగాళ్ళను పిచ్చెక్కించే రూపం ఆమెది. ఆమె ధనవంతుల ఇంట్లో పుట్టింది కాబట్టి, ఈ మధ్యనే భర్తను కొన్ని లక్షలుపోసి కొనుక్కుంది. లక్షలకు తగ్గట్టుగా లెక్కలేనన్ని కానుకలూ వగైరాలు శాంతి వెంబడే నడుచుకుంటూ భర్త కుమార్ ఇంటికి వచ్చేశాయి. కుమార్‌కి తండ్రిలేడు. తల్లిచాటు బిడ్డడు.

ఆడాళ్లు తెల్లగావుంటే అందంగా ఉంటారని మగాళ్ళకు పిచ్చి నమ్మకం. కాని నల్లగావున్న స్త్రీలోవున్న కళ తెల్లగా వున్నవాళ్ళలో ఉండదని కొంతమంది మగాళ్ళకు తెలియదు. ఈ సత్యం కుమార్ తెలుసుకున్నాడు.

ఒక నెలరోజులు శాంతితో సహజీవనం సాగించేడు.

ఒకరోజు రాత్రి, శాంతి తన భర్త కుమార్‌తో మర్నాడు నాగార్జున

సాగర్‌కి మినీ హనీమూన్ వెళ్ళడం గురించి అక్కడనుండి విజయవిహార్ ఎ.సి.రూమ్‌లో అనుభవించే మధురసుఖాలు కలలుగా కంటోంది.

ఈలోగా....

తన భర్త, అత్తగారి మాటలు వినిపిస్తూంటే తలుపుచాటుగా నిలబడి వినసాగింది శాంతి.

"పిచ్చి వెధవాయ్. నల్ల ముం...ని తొందరగా వదిలించుకోరా. నాగార్జునకొండకి లాంచీమీద వెళ్ళండి. దారిలో కృష్ణలోకి తోసేయ్. జారి పడిపోయిందని ఏడుద్దాము. తర్వాత కార్యక్రమం మామూలే. మళ్ళీ నీకు మంచి కట్నంతో పెళ్ళిచేస్తాను" అత్తగారి మాటలు.

"అమ్మా, పాపం శాంతి మంచిదే. పైగా నల్లగా వున్నాకూడా అందంగా ఉంటుందే" అంటున్నాడు తన భర్త.

"ఏడిశావ్ వెధవాయ్ వోర్నాయనోయ్. నీకు అది ఏదో మందు పెట్టిందిరోయ్. నువ్వు సాగర్‌నుంచి దీనితో తిరిగి వచ్చావంటే నన్ను చూడవు. నా శవాన్ని చూస్తావు" అంటోంది అత్తగారు.

శాంతికి తన ఎదురుగావున్న ఫోటోలో తన భర్త తన పాలిట మృత్యుదేవతలా కనబడుతున్నాడు.

మర్నాడు.....

తెల్లవారుజామున....

శాంతి అత్తగారు....

కిరసనాయిలుతో తడిచి ఉంది.

ఎదురుగా శక్తి స్వరూపిణిలా శాంతి!

"నన్ను చంపించి మళ్ళీ మీ అబ్బాయికి పెళ్ళిచేస్తారా! అలాగే.... ముందు నిన్ను చంపింతర్వాత మా సంగతి చూసుకుంటాం" అంటూ చేతిలో అగ్గిపెట్టెతో నిలబడివుంది శాంతి.

"వద్దుతల్లీ. నన్ను ఇలా బ్రతకనియ్యి, నీ జోలికి రాను" అని ప్రాధేయపడుతూంది అత్తగారు.

ఈలోగా శాంతిభర్త కుమార్ వచ్చాడు.

....పరిస్థితి చూసి శాంతి దగ్గరకు వెళ్ళడానికి జంకుతున్నాడు కుమార్.

నిప్పుకణికల్లాంటి....
ఎర్రని కళ్ళతో....
చేతిలో అగ్గిపెట్టెతో....
కాళికలాగా శాంతి.

"వద్దుశాంతీ" అని ప్రాధేయపడుతున్నట్లుగా తన తల్లిని నిశ్చేష్టుడై చూస్తున్నారు కుమార్.

శాంతి స్త్రీ జాతి కంతటికీ ప్రతినిధిలా విశ్వరూపం ధరించిన భద్రకాళిలా ఉంది.

శాంతి....
మరి ఏం చేయాలనుకుంటుందో....

....o....

## నేనేం చేయాలి?

నన్ను విద్యార్థుల ఆన్సర్ పేపర్లు దిద్దమని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయి.

భావి భారత పౌరులు విజ్ఞానానికి విలువ కడుతున్నాను.

శ్రీరాముడు ఎలా వుంటాడు? వర్ణించండి.

అచ్చం ఎన్.టి.ఆర్. లా వుంటాడు.

ఇంకో ఆన్సర్ పేపర్లో :

సార్ నన్ను కరుణించండి. పరీక్షలు 103 డిగ్రీల జ్వరంతో రాస్తున్నాను. ప్లీజ్ నన్ను పాస్ చెయ్యండి.

మరో దాంట్లో :

తెలుగు పైపు చేసిన నాలుగు షీట్లు తగిలించి వున్నాయి. అవి ప్రశ్నల పేపర్లో 6వ ప్రశ్న నుండి 9వ ప్రశ్నవరకూ కాపీ చేసుకోమని